
ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 21 జనవరి, 2026 | పేజీలు : 08



పొగమంచులోనే హైవే ప్రయాణం 2



# మహిళల సాధికారతకు 'ఇందిరమ్మ' భరోసా

## కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

### యాదగిరిగుట్టలో వడ్డీ లేని రుణాల పంపిణీ.. మహిళా సంఘాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసి, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులను' చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో' ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు రూ.98.23 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కును మంత్రి అందజేశారు. అలాగేతరువాయి 2లో...



# మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్రంలోని మహిళ సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మహిళ సంక్షేమంలో భాగంగానే మహిళ సంఘాలకు పెద్ద ఎత్తున వడ్డీలేని రుణాలను అందజేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం మహిళలచే అందించే వడ్డీలేని రుణాలలో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటిలో 365 స్వయం సహాయక సంఘాలకు 1,36,62,586 రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు. సూర్యాపేట జిల్లాలోని 109 మంది దివ్యాంగుల పరికరాలు మంజూరు అవ్వగా కోదాడ నియోజకవర్గంలకు చెందిన 50 మంది అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత మహిళలతో పాటు పట్టణ ప్రాంత మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేస్తుందని చెప్పారు. దివ్యాంగుల ట్రై సైకిల్స్, మోటార్ స్కూటీలు, లాప్‌టాప్‌లు ఇస్తున్నామని హుజూర్‌నగర్‌లో ఇంకా ఎక్కువ సంఖ్యలో పరికరాలు అవసరం అయితే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అర్హత ఉన్న



2

# ఆర్‌టిసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## సూర్యాపేట డిపో మేనేజర్ సునీత



# ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీంల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి (ఫ్లయింగ్ స్క్వాడ్)స్టాటిక్ సర్వైలెన్స్ టీంల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన ఉదయాదిత్య భవన్‌లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు. చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, డబ్బు, మద్యం పట్టుబడితే ఎలా సీజ్ చేస్తారో ఆయా బృందాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల హ్యాండ్ బుక్ ఒకటికి పదిసార్లు చూసుకోవాలని, అవసరమైతే మున్సిపల్ కమిషనర్ సలహాలను తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి అప్రమత్తతతో తరువాయి 2లో

# ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీంల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతను బలోపేతం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, జెడ్‌పి సిఈఓ బి.శ్రీనివాసరావు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు హాజరయ్యారు.

# ఆర్‌టిసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఆర్‌టిసి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూర్యాపేట డిపో మేనేజర్ సునీత అన్నారు. ఇటీవల సూర్యాపేట ఆర్‌టిసి డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెను మంగళవారం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్‌టిసి ప్రజలకు మరింత చేరువైందన్నారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్‌టిసి బస్సులు భరోసా కల్పించేలా సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అంకితభావంతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి సిఐ బి సైదులు, సూపర్‌వైజర్లు జి.రమశ్రీ, కె.ధనమ్మ, బి.రామయ్య, మాచర్ల భాస్కర్, ఆర్‌టిసి సిబ్బంది ప్రతినిధులు సుంకరి శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచులోనే హైవే ప్రయాణం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై నకిరేకల్ పరిధిలో మంగళవారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఉదయం 8:30 గంటలు దాటినా మంచు వీడని పరిస్థితి కొనసాగడంతో హైవేపై ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. ముందు సాగుతున్న వాహనాలు స్పష్టంగా కనబడకపోవడంతో టూ వీలర్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దృశ్యమానత తీవ్రంగా తగ్గడంతో వాహనదారులు నెమ్మదిగా సాగుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

# అడపాల లక్ష్మీ దేవమ్మ మృతి బాధాకరం



ఎంఎల్‌ఏ బాలునాయక్ నివాళి

**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అడపాల మాధవరెడ్డి తల్లి అడపాల లక్ష్మీ దేవమ్మ మృతి బాధాకరం అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం విషయం తెలుసుకొని ఎంఎల్‌ఏ బాలునాయక్ చెరుకుపల్లిలోని ఆమె స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ మీసాల రామచంద్రయ్య శశిధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** గ్రామీణ ప్రాంతాలలో రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అంచలంచలుగా ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తుందని రోడ్లు భవనాలు సినిమా ప్రోగ్రాం శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు ఆయన మంగళవారం మోటకొండూర్ మండలంలోని మాటూర్ లో నూతనంగా నిర్మించనున్న 33/11 కే వి విద్యుత్ ఉప కేంద్రాన్ని రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ సురేష్, సిఈ బాలస్వామి, డిఈ వెంకటేశ్వర్లు తో కలసి నూతన విద్యుత్ ఉప కేంద్రానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం చాలా వెనుకబడి ఉందని బీర్ల ఐలయ్య చొరవతో ఎంపీడీవో ఎమ్మార్వో పోలీస్ స్టేషన్ భవనాలకు శంకుస్థాపన చేసినట్లు మండల కేంద్రానికి అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గానికి మల్లన్న సాగ 600 కోట్లు 600 కోట్ల నిధులతో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో మోటకొండూరు మండలంను అభివృద్ధి పరిచే బాధ్యత నాదని, మాటూర్‌ను దత్తత తీసుకొని అన్ని వసతులు కల్పిస్తానని తెలిపారు. మాటలు గ్రామస్తుల కోరిక మేరకు పాఠశాల ప్రధాని గోడను మాటూరు నుండి పెద్దబాయి రాయికుంటపల్లి మీదుగా మోటకొండూర్ వరకు బీటి రోడ్డు నిర్మాణం పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తనకు తెలియజేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సర్పంచులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఇల్లందుల మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, మాటూరు సర్పంచ్ జన్నే సిద్ధులు, మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్, ఎంపీడీవో ఇందిర, తాసిల్దార్ నాగదివ్య, ఎఈ సుజన్ కుమార్, నాయకులు పారునంది బాస్కర్, బుగ్గ కొంరయ్య వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

వారందరికి దివ్యంగా పరికరాలు ఇస్తామన్నారు. హుజూర్‌నగర్‌లో 91 మహిళ సంఘాలకు బ్యాంకు రుణాల కింద 272 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి కింద 785 సంఘాలకు 32 కోట్ల 60 లక్షలు, స్వయం ఉపాధికింద 127 సంఘాలకు 1.90 కోట్ల రూపాయల రుణాలను అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరెల పంపిణీలో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటిలో 7836 చీరెలను పంపిణీ చేస్తున్నామని, ఈనెల 22న ఇంకా అవసరమైన వారందరికి చీరెల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ అభివృద్ధిలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపట్టామని, ప్రత్యేకించి వైద్య సహాయం అవసరమైన వారికి అవసరమైన 461 మందికి కోటి 92 లక్షల చెక్కులను నేడు పంపిణీ చేశామని, ముఖ్యమంత్రి సహాయ నిధికింద ఇప్పటి వరకు 21 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని, రామస్వామిగుట్ట వద్ద ఉన్న 2160 సింగిల్ బెడ్‌రూం ఇళ్లను ఇల్లులేని నిరుపేదలకు ఇస్తామని, ఇల్లు అవసరమైన వారు రెండు రోజుల్లో దరఖాస్తులు సమర్పించాలని మంత్రి కోరారు. హుజూర్‌నగర్ డిగ్రీ, జూనియర్ కళాశాలలో నిర్మాణం, ఆసుపత్రి సిటి స్కాన్, డయాలసిస్, బ్లడ్ బ్యాంకు వంటి ఏర్పాట్లు చేశామని, నాగార్జునసాగర్ కింద ఇప్పటి వరకు పండించని విధంగా రెండేళ్లలో అత్యధిక పంట పండించడమే కాకుండా ఎంఎస్‌పి కి అత్యధిక ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 13,500 కోట్ల రూపాయల వ్యయంతో 3.17 కోట్ల మందికి ప్రతి ఒక్కరికి ఆరు కేజీల సన్నబియ్యం ఇస్తున్నామని, హుజూర్‌నగర్‌లో 123 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల మంజూరు అయిందని, ఈ నెల 23 రాష్ట్ర గవర్నర్ ద్వారా వ్యవసాయ కళాశాల శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించి 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 28 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల ద్వారా మహిళలు ఆదాయాన్ని సమకూర్చుకుని అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తున్నదని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఇచ్చే పరికరాల ద్వారా వారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహా, మార్కెట్ కమిటి చైర్మన్ రాధిక దేశ్‌ముఖ్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్లు, ఎంపిడివోలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించాలి




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రైతులకు సరిపడా యూరియా అందించాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ధీరావత్ మోహన్‌నాయక్‌లు అన్నారు. మంగళవారం ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండలోని జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్‌కు వారు వినతిపత్రం అందించి మాట్లాడారు. యూరియా ఆన్‌లైన్ బుకింగ్ యాప్‌ను రద్దు చేయాలని, జిల్లాలో క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలు నిర్వహించాలని, రైతులకు క్వింటాకు రూ.500 బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమా చేయాలని అన్నారు. గత సంవత్సరం అధిక వర్షాలకు పంటను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.10వేల పరిహారం అందించాలన్నారు. విత్తన వ్యాపారులకు పెట్టుబడి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్న నూతన విత్తన చట్టాన్ని సవరించాలని, రైతులకు హాని కలిగించే చట్టాన్ని అమలు చేయవద్దన్నారు. యాసంగి సీజన్‌లో రైతులు వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయల పంటలు సాగు చేసుకుంటున్నారని, రైతులు యూరియా చాలా అవసరం ఉన్నందున సరిపడా అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ నాయకులు ఉన్నారు.

# మహిళల సాధికారతకు 'ఇందిరమ్మ' భరోసా

(మొదటి పేజీ తరువాయి)

వివిధ బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా 87 సంఘాలకు రూ.12.73 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో మహిళల ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పెట్రోల్ బంకులను కూడా మహిళల పేరుతోనే కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. యాదగిరిగుట్ట అభివృద్ధికి రూ.100 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ.210 కోట్లతో పైపులైన్ పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 18 ఏళ్ల నుంచి 100 ఏళ్ల లోపున్న ప్రతి మహిళకు ప్రభుత్వం పుట్టింటి సారెగా 'ఇందిరమ్మ చీరలను' అందిస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. 'ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగవంతం చేశామని గంధమల్ల రిజర్వాయర్ పూర్తయితే లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, యాదగిరిగుట్ట కాంగ్రెస్ టౌన్ పార్టీ అధ్యక్షులు బంధారపు బిక్షపతి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్, సైదాపురం ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, యాదగిరిగుట్ట మాజీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, దాతరుపల్లి సర్పంచ్ సరిత భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/డిండి :** జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు డిండి సర్పంచ్ నల్లగంతుల రవి అన్నారు. మంగళవారం పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులను పాఠశాలలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ కౌసర్ రషీద్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతాంజలి, ఉపాధ్యాయులు బృందం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గీతాంజలి, సినియర్ ఉపాధ్యాయులు తిరుపతయ్య, ధనమ్మ, సరోజ, అనిత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో చరిత్ర సృష్టించిన సాందీప్ విద్యార్థులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆంగ్ల భాషపై పూర్తి పట్టు సాధించి పాఠ్య పుస్తకాలే కాకుండా 21వ దశాబ్ధానికి ఉత్తమ బోధనతో ఈ విజయం సాధించారని సాందీప్ పాఠశాల వ్యవహర్త గానూతుల సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఇంటర్ నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఐఈఓ పోటీ పరీక్షలలో నల్లగొండ పట్టణంలోని ప్రముఖ పాఠశాల సాందీప్ హైస్కూర్ నుండి 41 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపిక కాబడి చరిత్ర సృష్టించారు. ఈసందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భాషకు కావలిసిన వ్యాకరణము మంచి అవగాహన భాషా పరిజ్ఞానం గల ఉత్తమ బోధనతో ఈ విజయం సాధించారని అన్నారు. అనంతరం రెండవ దశకు అర్హత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# క్లస్టర్ సిఎం కప్ ఆటల పోటీలు

**ప్రజాపక్షం/రామన్నపేట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్లస్టర్ సీఎం కప్ ఆటల పోటీలను రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామం లో గ్రామసర్పంచ్ గర్దాస్ విక్రమ్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్‌లు, పంచాయతీ సెక్రటరీ రసూల్, ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వనభోజనం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఇంద్రియాల గ్రామంలో గిరిజన సంప్రదాయంగా ఘనంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి కీడు సందర్బంగా మంగళవారం తండా గిరిజన వాసులు వన మహోత్సవంలో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధీరవత్ వెంకటేష్, మాజీ వార్డ్ దారావత్ రవి, గుగులోత్ దేవా, గుగులోత్ చందర్, గుగులోత్ లక్ష్మ ణ్, ధీరవత్ రాములు, దారావత్ దేవా, ధీరవత్ మోహన్, ధీరవత్ రవి, ఇస్లావత్ బీక్నా, గుగులోత్ కుమార్, ధీరవత్ భీమ్లా, పంత్య మంగ్య, గుగులోత్ బిచ్య వీరయ్య, బర్మవత్ రాందాస్, గుగులోత్ సుధాకర్ అశోక్, ధీరవత్ బిక్షపతి, ధీరవత్ మహేందర్, భూపాల్, శ్రీను, ఇస్లావత్ అర్జున్, వెంకటేష్, శ్రీధర్, వెంకటేష్, సందీప్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల సర్పంచ్ల ఫోరమ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను భువనగిరి మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి హోటల్ వివేరాలో సుజల దాత, భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ, అతికం లక్ష్మి నారాయణ, సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష శ్రీనివాస్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంచి మల్లయ్య, భువనగిరి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యేని కలిసిన గ్రామస్తులు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని నివాసంలో బిన్ తిమ్మాపూర్ గ్రామస్తులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మన నూతన గ్రామ సమస్యలను సెక్టార్ 1 ఉన్న రోడ్డు సెక్టార్ 5 స్మశాన వాటిక సమస్యను, సెక్టార్ 4లో ఉన్న సమస్యను వాటర్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత తొందరగా సమస్యలన్నీ పరిష్కారం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం భువనగిరి మండలం అధ్యక్షులు జిన్నా మల్లేష్, పిన్నం శ్రీశైలం, ఉపసర్పంచ్ పిన్నం లతా రాజు, మాజీ సర్పంచ్ తోటకూరి రమేష్ యాదవ్, ఐదవ వార్డ్ మెంబర్ తోటకూరి పాండు యాదవ్, ఎనిమిదవ వార్డ్ మెంబర్ రావుల శ్రీనివాసు, బిఎన్టి స్పోరట్స్ అధ్యక్షులు లింగాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు

### మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్షం : మంత్రి కోమటి రెడ్డి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండల కేంద్రంలో వై.యస్.యన్ గార్డెన్స్‌లో మంగళవారం రోజున స్వయం సహాయక సంఘాల సభ్యులకు రోడ్ల భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పధకాలను అమలు చేస్తుందని అందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో గత రెండు సంవత్సరాల నుండి మెప్మా ద్వారా స్త్రీ శక్తి మరియు స్త్రీల యొక్క ఆర్థిక బలోపేతానికి కొరకై కృషి చేయుచూ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బాగంగా ఆలేరులో 375 మహిళా సంఘాలకు రూ.78,87,160 వడ్డీ లేని రుణాల చెక్కులను స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో వివిధ బ్యాంకులు మరియు స్త్రీ నిధి వారి సహకారముతో 179 సంఘాలకు రూ.15,29,00,000 బ్యాంకు లింకేజీ చెక్కులను స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు ఆలేరు మున్సిపాలిటీలోని 176 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 1065 వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కావున మహిళా సంఘ సభ్యులు ప్రభుత్వం అందించిన లోన్లను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఏజాజ్, మాజీ కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, జనగామ ఉపేందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు చీర శ్రీశైలం, బీజని భాస్కర్, అరె ప్రశాంత్ గౌడ్, ఆంజనేయులు, ఉప్పలయ్య, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల బుకింగ్ యాప్‌ను సులభతరం చేస్తాం

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎరువుల బుకింగ్‌యాప్‌ను సులభతరం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వ్యవసాయశాఖ కార్యదర్శి గోపి పేర్కొనట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో వ్యవసాయ యాంత్రీకరణ కింద పనిముట్లు పంపిణి కార్యక్రమానికి వచ్చిన అనేక మంది రైతులు బుకింగ్ యాప్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. యాసంగి సీజన్‌లో కొంతమంది మొదటి విడత యూరియా వరి పొలాల్లో వేయలేదని బుకింవ యాప్‌లో యూరియా బుక్ చేస్తే మిర్యాలగూడ పరిసర ప్రాంత దుకాణాల్లో స్టాక్ చూపడం లేదని నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం మండలాల్లో యూరియా స్టాక్ చూపుతున్నారని అంత దూరం ఎలా వెళ్లాలని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో వెంటనే ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నాగేశ్వర్‌రావుకు ఫోన్ చేయడంతో ఆయన స్పందించి వెంటనే తమ శాఖ కార్యదర్శితో మాట్లాడమని చెప్పారు. దీంతో వారు కార్యదర్శికి ఫోన్ చేసి రైతుల బాధలు ఆయనకు తెలియచేశారు. బుకింగ్ యాప్‌లో బుక్ చేస్తే నియోజకవర్గం పరిధిలోని రైతులకు ఎరువులు, యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా బుక్ చేసే ముందు రైతులు తమ ఆధారకార్డు నెంబర్ నమోదు చేయాలని కార్యదర్శి సూచించారని రైతులకు వారు వివరించారు. దీంతో రైతులు ఊరట చెందారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని ప్రకాశం బజార్ తారక జ్యువెలర్స్, లైఫ్ స్టైల్ స్టీల్ ప్యాలెస్, ఓల్డ్ కలెక్టరేట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హుడా డేట్స్, నట్స్ షాప్‌ని మంగళవారం మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి నిర్వాహకులు మహమ్మద్ సల్మాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి విధానంలో ప్రస్తుత కాలం డయాబెటిస్, గుండె, మొదలైన రోగాలకు తమ శరీరాలు నిలయాలుగా మారుతున్నాయన్నారు. అందుకు భిన్నంగా పౌష్టిక ఆహార పదార్థాలను స్వీకరించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చు అని తెలిపారు. మంచి నాణ్యత,రుచి,తాజాగల డ్రై ఫ్రూట్స్‌లో అనేక రకాల ప్రోటీన్స్, విటమిన్స్, ఐరన్, ఫైబర్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయని తెలిపారు. ఈ అవకాశం పట్టణ, గ్రామీణ ఆరోగ్య శ్రేయోభిలాషులు, కష్టమర్లు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ ఖాజర్, మహమ్మద్ ఖయ్యూం పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి



సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం

**ప్రజాపక్షం/రామన్నపేట :** పరిసరాల పరిశుభ్రతలో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పరిసర ప్రాంతాలను కలుషితం కాకుండా చూసుకోవాలని రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. గ్రామంలో ఒకటవ వార్డులో అపరిష్కృతంగా పేరుకుపోయిన కంప చెట్లని, పిచ్చి మొక్కలని తొలగించి మూసుకుపోయిన రహదారులను జెసిబితో శుభ్రం చేయించారు. ఈ సందర్బంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్‌లో వేయాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన పెంట దిబ్బలను, పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని, ప్రధాన వీధుల్లోపరిసరాల శుభ్రతకు గ్రామ పంచాయతీ బాధ్యతగా పనిచేస్తుందని గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు యాదాసు మంగమ్మ నర్సింహా, యాదాసు లక్ష్మ ణ్, గ్రామ ప్రజలు ఎండీ మైనొద్దీన్, కూనూరు లింగస్వామి, సప్పిడి భగవంత రెడ్డి, నోముల నర్సిరెడ్డి, ఎండీ బద్రోద్దీన్, శానగొండ శ్రీధర్, ఉయ్యాల స్టాలిన్, గ్రామ పంచాయతి సిబ్బంది బూడిద మారయ్య, కనుకుంట్ల భారతమ్మ పాల్గొన్నారు.



## చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల సౌకార్యాల ఏర్పాట్లపై నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం గుట్ట పైన కళ్యాణ మండపం,భక్తుల క్యూ లైన్లు,భక్తుల రాకపోకలకు ఇబ్బంది కల్గకుండా దుకాణ సముదాయం ప్రాంతాలను పరిశీలించి, ఆలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చెరువుగట్టు దేవస్థానం ఈవో మోహన్ బాబు, ఏఈ, నల్లగొండ టూటౌన్ సీఐ రాఘవరావు, చండూర్ సీఐ ఆది రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు, స్థానిక ఎస్ఐ పి.విష్ణుమూర్తి, ఆలయ సిబ్బంది, జాతరకు సంబంధించిన కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన మండల అధ్యక్షుడిగా గజం సత్తయ్య



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల గ్రామ పరిపాలన అధ్యక్షులుగా గజం సత్తయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్ మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా చక్రపాణి అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డి.నరసింహులు, ఉపాధ్యక్షులుగా మౌనిక, కోశాధికారిగా ఎన్.శ్రీలత, సభ్యులుగా రాజమణి, సుమిత్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ధనవంతు, కోశాధికారి భానోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో దైద

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డకు చెందిన బుడిగె లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా, వారి దశదిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, గిరి, లింగయ్య, శంకర్, లింగస్వామి, నక్షత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు హుండీ ఆదాయం రూ.32.84లక్షలు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** చెరువుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు మంగళవారం గట్టు కింది అమ్మవారి ఆలయ హుండీలు,గట్టు పైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను లెక్కించారు.గట్టు కింద అమ్మవారి ఆలయ హుండీ రూ.3,85,695 ఆదాయము గట్టు పైన శ్రీ స్వామివారి ఆలయం హుండీ ఆదాయము రూ.28,98,762లు మొత్తం 52 రోజులకు గానురూ.32,84,457లు వచ్చినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ, పరిశీలకులు సుమతి ఇన్స్పెక్టర్, నందిగామ దుర్గా శివ సాయి సేవా సమితి సభ్యులు,హెచ్. డిఎఫ్‌సి బ్యాంక్ నల్లగొండ బ్రాంచ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట దినంగా పాటించిన ఆర్‌టిసి కార్మికులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** టిజిఎస్‌ఆర్‌టిసి రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు నల్లగొండ డిపోజెఏసి ఆధ్వర్యంలో డిపో సిబ్బంది ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించి పోరాట దినంగా పాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్‌టిసి కార్మికులను, ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, యూనియన్ల పునరుద్ధరణ జరపాలని, 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలని, సిబ్బంది అందరికి సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని తదితర పెండింగ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు బాసాని వెంకటయ్య, ఎన్‌ఆర్‌సి రాజు, ఈఎస్ రెడ్డి, ఏఎల్ స్వామిలు ఉన్నారు.

# సిఎం కప్ పోటీలు విజయవంతం

**ప్రజాపక్షం/త్రిపురారం:** గ్రామస్థాయిలో నిర్వహించనున్న మండల స్థాయి సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో విజయ కుమారి తెలిపారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల సమావేశ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేసుకోవాలన్నారు.. సీఎం కప్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రవి నాయక్, పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల పీడీలు పాల్గొన్నారు.

# బత్తాయి రైతులకు ఎఫ్‌బీఓ ఏర్పాటుకు సిద్ధం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బత్తాయి రైతులు మంచి లాభాలను అర్జించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లి బత్తాయిపై అధ్యయనం చేసిన బత్తాయి రైతులతో నిర్వహించిన సమావేశంలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. బత్తాయి మార్కెట్ లేకపోవడం వల్ల తాము నష్టపోతున్నమని,దళారుల చేతిలో మోసపోతున్నామని, మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. తాము పంట సాగు నుంచి మార్కెటింగ్ వరకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, ముఖ్యంగా ధరల స్థిరత్వం లేకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయన్నారు. తాము ఎఫ్‌బీఓ ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఎఫ్‌బీఓ ఏర్పాటు చేయడం ద్వారా పంటకు సరైన గిట్టుబాటు ధర, నాణ్యమైన ఇన్‌పుట్స్ సమిష్టిగా కొనుగోలు, నిల్వ సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, నేరుగా మార్కెట్‌లకు అనుసంధానం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు,రాయితీలు, సబ్సిడీలు కూడా సులభంగా అందే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ బత్తాయి రైతులు ఒక విజన్‌తో ముందుకెళ్తే సక్సెస్ అవుతారని, రాష్ట్రంలోని నల్గొండ జిల్లా బత్తాయి ఎక్కువగా పండించే జిల్లా అని ఉద్యాన పంటల సాగుతో చాలా లాభాలు ఉన్నాయని అన్నారు. జిల్లా హార్టికల్చర్ అధికారి సుభాషిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, శాస్త్రవేత్త హరీఫ్ ఖాన్, నాబార్డ్ డీజీఎం వినయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరాలి



**ప్రజాపక్షం/చండూరు :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో పోటీ చేసి అత్యధిక స్థానాలతో బిజెపిని గెలిపించి మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేయాలని రాష్ట్ర నాయకులు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ కర్నాటి ధనంజయ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.స్థానిక భారత్ చంద్ర గార్డెన్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమావేశం బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్నికల కన్వీనర్ బొబ్బిల మురళి మనోహర్ రెడ్డి,కో కన్వీనర్లు తడకమల్ల శ్రీధర్, వరికుప్పల యాదగిరి హాజరై మాట్లాడరు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూతు రాజ్ శ్రీహరి, జిల్లా నాయకులు మంచుకొండ రామ్మూర్తి, సోమ నరసింహ, అన్నపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, పేర్ల గణేష్ సముద్రాల వెంకటేశ్వర్లు, రావిరాల శ్రీను, బిజిలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ చర్యతో హార్ట్ ఎటాక్ నుంచి కాపాడవచ్చు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** యువత సామాజిక బాధ్యతను గుర్తించి సేవాభావంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ సెల్,డిడిఓ,డివైఎస్ఓ తెలంగాణకు చెందిన జి.నర్సింహ గౌడ్ అన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సామాజిక అవగాహన, ఆరోగ్య చైతన్యం, ముఖ్యంగా హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల ద్వారా వ్యక్తిత్వ వికాసంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవలు అందించవచ్చని సూచించారు.నిఖత్ ఉన్నిసా మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో యువతలో సరైన సమాచారం ద్వారా అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.ఈకార్యక్రమానికి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వెంకట్ రమణ రెడ్డి అధ్యక్షత వహించగా రిజిస్ట్రార్ ప్రొఫసర్ రవి అలువాల,వివిధ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు,వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** టిజిఎస్‌ఆర్‌టిసి సంస్థలో పనిచేసి రిటైర్డ్ అయిన విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ పదవీ విరమణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎం కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 2017 సంవత్సరం నుండి ఆర్‌పిఎఫ్‌కు సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. విశ్రాంతి ఉద్యోగులకు ప్రతి సంవత్సరం ఇచ్చే లైఫ్ సర్టిఫికెట్ను ఆన్‌లైన్ ద్వారా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగస్తుల భార్యాభర్తలకు సూపర్ లగ్జరీ బస్సులలో ప్రయాణం చేయుటకు అనుమతించాలన్నారు. అదేవిధంగా హైదరాబాదులోని తార్నాక ఆర్‌టిసి సంస్థకు సంబంధించిన హాస్పిటల్లో వైద్యం సౌకర్యం కొరకు రిటైర్డ్ ఉద్యోగస్తులకు సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శిలు ఎం నందం, ఈ శంకరయ్య, రీజినల్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ భువనగిరి శంకరయ్య, కోశాధికారి బి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, పిఆర్ రెడ్డి, విఎస్‌పి రావు, ఏ లక్ష్మయ్య, ఈ.శంకరయ్య.రవీందర్.రామ్ శెట్టి తదితరులు ఉన్నారు.



# సిఎంపై నల్లగొండ ఎస్‌పికి బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్‌ను బిఆరెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అవమానపరిచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం పట్ల నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా ఎస్‌పిని కార్యాలయంలో కలిసిచట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.బిఆర్ఎస్ పార్టీలో ఆందోళన కలిగించే విధంగా శాంతి భద్రతలకు విఘాతం కల్పించే రీతిలో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టమని,పార్టీ జెండా దిమ్మెలు కూల్చివేయాలని వ్యాఖ్యానించడం పట్ల ఫిర్యాదు చేస్తూ ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా వారి వ్యాఖ్యలు ఉన్నందున్నారు.ఎస్‌పిని కలిసిన వారిలో శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి, జడ్‌పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు,నోముల భగత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,కొండూరు సత్యనారాయణ,సయ్యద్ జాఫర్,జమల్ ఖాద్రి తదితరులు ఉన్నారు.

# స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన నవీన్ నికోలస్



**ప్రజాపక్షం/మర్రిగూడ :** పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందిస్తున్న రాష్ట్ర విజన్ బుక్ హైదరాబాద్‌లో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్ వారు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి విద్యార్థుల మంచి ఫలితాలకై ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రాక్టీస్ చేయాలని దీంతో పాటు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రభుత్వంతో పాటు పిఆర్ఆర్ లాంటి ఫౌండేషన్ వారు విద్యార్థుల చేయూత కోసం భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో రూపొందించాలని వాటికోసం మా వంతు ప్రోత్సాహం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్,ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్, నీటిపారుదల శాఖల మధ్య వివాదం సుఖాంతం




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ కాలనీలో క్వార్టర్స్ కోసం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స శాఖ, నీటిపారుదలశాఖ మధ్య మంగళవారం మధ్యాహ్నం నుంచి జరిగిన వివాదం రాత్రి సుఖాంతమైంది. ఎన్ఎస్పీ సబ్ డివిజన్ కార్యాలయ భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో క్యాంపులోని ఏఈ టైప్ క్వార్టర్ కొన్నాళ్లుగా ఖాళీ ఉండడంతో అందులోకి ఎన్ఎస్పీ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఖాళీగా ఉన్న ఏఈ టైప్ క్వార్టర్‌ను శుభ్రం చేసి అందులోకి కార్యాలయాన్ని మార్చారు. దీంతో క్వార్టర్ తమకు జిల్లా కలెక్టర్ కేటాయించారని పాత భవనం ఖాళీ చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది దస్త్రాలను తీసుకొచ్చారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది క్వార్టర్‌లోకి రాగా ఎన్ఎస్పీ సిబ్బంది అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. రాత్రి 7గంటల వరకు ఉత్కంఠ నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్అమిత్ వివాదం జరుగుతున్న క్వార్టర్ వద్దకు చేరుకోని పరిస్థితి సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం క్వార్టర్‌లోకి మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నాయని ఆదేశాలు దిక్కరిస్తే ఎవరైనా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. క్యాంప్‌లో ఆక్రమణలు జరుగుతున్నాయని వాటిని నిరోధించాలని క్యాంప్ అధికారులను కోరారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, జవహర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ టి.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం సహించం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజల తరపున ప్రశ్నించే నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, హరీష్ అన్న సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ గుండాల మల్లేష్ విమర్శించారు. హరీష్ రావు కు నోటీసులు జారీ చేస్తే తెలంగాణ సమాజం మొత్తం కదిలి వస్తుందని హెచ్చరించారు. ఎన్ని నోటీసులు, కేసులు పెట్టినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో హరీష్ రావు నిబద్ధతతో పని చేసిన ప్రజల నేత అని పేర్కొన్నారు. సిఎం బెదిరింపులకు బిఆర్ఎస్ భయపడదని, అవినీతిపై ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల మాడుగులపల్లి మండలం కోయిలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిడిపిఓ చంద్రకళ, సర్పంచ్  మారయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జె.నాగమణి, పంచాయతీ కార్యదర్శి వణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ పార్వతి, ఆయా జ్యోతి, పాల్గొన్నారు.

## స్వామివారి కల్యాణానికి ఆహ్వానం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఈనెల 30వ తేదీన చెన్నారం గ్రామ సర్పంచ్ రమావత్ తులసిరాంనాయక్ అనూషల సహకారంతో నిర్వహించనున్న శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి కల్యాణం, మరుసటి రోజు నిర్వహించే రథోత్సవానికి దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మంగళవారం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలకు, ఎంఇఒ నాగేశ్వర్ రావులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరాంనాయక్, మాజీ ఎంపిటిసి జగన్‌నాయక్, జంగిటి మల్లేషయాదవ్, రతన్‌లాల్‌లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. మంగళవారం నకిరేకల్ పట్టణ శివారులోని తాటికల్ లయన్స్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ మంగళపల్లి హెల్త్ విభాగం సిబ్బంది వృద్ధులకు ఉచితంగా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన రేపాల వెంకటేశ్వర్లు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, ట్రస్ట్ కార్యదర్శి ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, క్లబ్ పీఆర్ఓ వడ్లకొండ రామసాయిలు గౌడ్ పాల్గొన్నారు.

# రిపబ్లిక్ ఉత్సవాలకు ఎంపిక



**ప్రజాపక్షం/కోదాడ :** భారత ప్రభుత్వ, రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా న్యూఢిల్లీలోని ఇండియాగేట్ నుండి రాష్ట్రపతి భవన్ వరకు గల కర్తవ్యపథ్‌లో అట్టహాసంగా నిర్వహిస్తున్న జనవరి 26, 2026 రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు 161 మంది చిత్రలేఖనం పోటీల ద్వారా ఎంపికయ్యారు. కోదాడ తేజ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఊటుకూరి గ్రీష్మ చిత్రలేఖనం పోటీలలో పాల్గొని న్యూఢిల్లీలో జనవరి  26న కర్తవ్యపథ్‌లో జరిగే రిపబ్లిక్ దినోత్సవం వేడుకలను వీక్షించేందుకు అర్హత సాధించింది. గ్రీష్మ తండ్రి రవీందర్‌రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తల్లి శిరీష గృహిణి, గ్రీష్మ 3వ తరగతి నుండి తేజ విద్యాలయం పాఠశాలలో చదువుతుంది. గ్రీష్మకు చిత్రలేఖనం, నృత్యం అంటే ఇష్టమైన అభిరుచులు. వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలైన సందర్భంగా డిసెంబర్ 1 నుంచి 31వ వరకు దేశవ్యాప్తంగా భారతరక్షణ మం త్రిత్వశాఖ ఆన్‌లైన్ ద్వారా ఈ చిత్రలేఖనం పోటీలను ''సమృద్ధికా మంత్రి, ఆత్మ నిర్భర్ భారత్'' అనే అంశంపై నిర్వహించడం తో గ్రీష్మ అదే అంశంపై చిత్రించిన చిత్రలేఖనం జాతీయస్థాయిలో ఎంపికయింది. న్యూ ఢిల్లీలో ఘనంగా జరిగే రిపబ్లిక్ ఉత్సవాలకు ఎం పికైనందుకు మాకు సంతోషంగా ఉందని ప్రి న్సిపాల్ ఉస్తేల రమా సోమిరెడ్డి తెలిపారు. గ్రీష్మను ఉపాధ్యాయులు అభినందించారు.

# ఐద్వా జాతీయ సభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరగనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి పిలుపునిచ్చారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో ఐద్వా జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో విస్తృత చర్చ జరిపి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆమె విమర్శించారు. అలాగే విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో లేకుండా మారుతున్నాయని  ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఇందిర, పట్టణ అధ్యక్షురాలు పన్నాల శశికళ, ప్రతినిధులు సుంకి మనెమ్మ, సుంకి రేణుక, సంఘం విజయ, మంజుల, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేస్తాం

### జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** కాంగ్రెస్, బిర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించి మిర్యాలగూడ మున్సిపాలిటీలో బిజెపి జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బృందావన్ గార్డెన్‌లో మంగళవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీతో పొత్తు లేకుండా 48 వార్డుల్లో తమ అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బూత్ కమిటీలను ఏర్పాటు చేసి అన్ని బూత్‌లలో సమన్వయం చేసేందుకు నాయకులంతా ఐక్యమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సేవా ముసుగులో ఈ ప్రాంత ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ఆయన నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఎమ్మెల్యే గారడి విద్యలతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను విడుదల చేయించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఓట్లు దండుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. లక్ష్మారెడ్డి తన కుటుంబ సభ్యులను మున్సిపల్ ఛైర్మన్ పదవి కట్టబెట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారని, ఇది ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి ఉదయ్ ప్రతాప్, నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, ఎడ్ల రమేష్, ప్రభాకర్, సత్య ప్రసాద్, అశోక్‌రెడ్డి, చిలుకూరి శ్యామ్, హనుమంతరెడ్డి, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# బిసిల రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

### ఎన్‌ఆర్ఐ బిసి సెల్ అధ్యక్షుడు కిరణ్ కుమార్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** బీసీల రాజ్యాధికారం కోసం కలిసికట్టుగా ఉద్యమించాలని ఎన్‌ఆర్ఐ బిసి సెల్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ దూదిగామ పిలుపునిచ్చారు.యునైటెడ్ కింగ్డమ్‌లోని ప్రముఖ తెలంగాణ ఆర్గనైజేషన్ తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ టాక్‌కి చెందిన కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి, బిసి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ దూదిగామ మాట్లాడుతూ జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ర్యాగ కృష్ణ య్య నాయకత్వంలో బిసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి బిసిల రాజ్యాధికారం కోసం, బిసిల రిజర్వేషన్స్ కోసం కలిసికట్టుగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కుడుదుల, ఇతర ఎన్‌ఆర్ఐ బిసి మిత్రులు వేణు కలకోట,నాగరాజు తౌటం,రాకేష్ పటేల్, రవి ప్రదీప్ పులుసు,మధుసూధన్ గౌడ్ గోపుల్ల, సునిల్ కొక్కొండ,హరి గౌడ్,శ్రీకాంత్ జెల్ల,గణేష్ కుప్పల,అశోక్ గౌడ్ దుసారి,గణేష్ పాస్తం,సురేష్ బుడగం,ప్రవీణ్, ప్రశాంత్,రంజిత్, మహీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ

### సామాజికవేత్త హన్యానాయక్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** మానవసేవయే మాధవసేవ అని విశ్వాస పరిచర్య మందిరం వ్యవస్థాపకులు, సామాజికవేత్త, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, యాచకులు, కుష్టు రోగులకు మంగళవారం ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, మందులు, వైద్య పరికరాలు దుస్తుల కోసం తన వంతు బాధ్యతగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. పేద వర్గాలకు చేయూతనందించేందుకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, ప్రార్థన మందిరం సభ్యులు పాల్గొన్నారు.

## వాహనదారులకు బహుమతులు




**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి స్టేజి వద్ద గల భారత్ పెట్రోల్ బంక్ యజమాని మిరియాల అశోక్ వినూత్నంగా ఆలోచించి వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డిజిల్‌ను అందిస్తూ వాహనదారులకు ప్రోత్సాహకంగా బంక్‌లో ప్రతి వారం టూ వీలర్ వాహనదారులు రూ.200పైన, ఫోర్ వీలర్ వాహనాలకు రూ. 300లకు పైన పెట్రోల్, డిజిల్‌ను పోయించుకున్న వాహనదారులకు టోకన్‌లను అందిస్తూ ప్రతి వారం టోకన్‌లను డ్రా తీస్తూ వాహనదారులకు బహుమతులను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పెట్రోల్ బంక్ యజమాని మిరియాల అశోక్ డ్రాలో గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు.

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

**ప్రజాపక్షం/మునుగోడు :** మండలంలో నూతనంగా ఎన్నికైన  సర్పంచులు ఇతర గ్రామాలతో పోటీపడి తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అందరి సహకారంతో తీర్చిదిద్దుకోవాలని మండల అభివృద్ధి అధికారి యుగేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌లను ఉద్దేశించి వివిధ శాఖల మండల అధికారులు మాట్లాడారు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్‌లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాహసీల్దార్ నరేష్, సూపరిడెంట్ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి పద్మజ, విద్యాశాఖ అధికారి మల్లేష్, స్థానిక ఎస్ఐ రవి, తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ కుటుంబానికి అండగా ఉంటాం

**ప్రజాపక్షం/కోదాడ :** సమాజంలో అట్టడుగు అణగారిన వర్గాల వారికి ఇడబ్ల్యూఎస్ సోసైటీ అండగా ఉంటుందని ఆ సంస్థ వైస్ చైర్మన్ శ్రీనివాస్ బహదూర్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఇటీవల మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఇటువంటి ఘటనలు జరగడం చాల బాధకరమన్నారు. సోసైటీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నాగర్‌కర్నూలు ఎంపి డాక్టర్ మల్లు రవి ఫోన్లో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయం కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు నిర్భాగ్యులకు ఆర్థిక సహాకారం అందించి అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ జనరల్ సెక్రటరీ ప్రమోద్ మహారాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మ హ్మద్ ఖాజామొయినుద్దీన్, గంధం యాదగిరి, శ్రీకాంత్, ప్రేమ్, భాస్కర్ పాల్గొన్నారు.

## నర్సరీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** గ్రామాన్ని పచ్చని హరితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తామని సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను అన్నారు. మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు నర్సరీ పనులను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతోపాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అర్హులైన వారికి పని కల్పించడంతో పాటు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నవీన్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ కన్నెబోయిన కళ్యాణ్, వార్డు సభ్యులు మధు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఎవరు చనిపోయిన కులమతాల తారతమ్యం లేకుండా ఆ కుటుంబానికి ఆపదలో అండగా నిలిచేందుకు రూ. 5వేలు ఖానాపూర్ గ్రామ సిపిఐ సర్పంచ్ ప్రతిమ విజేందర్‌రెడ్డి అందజేస్తున్నారు. సోమవారం ఖానాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ జమ్ములు మృతి చెందారు. జమ్ములు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా మంగళవారం రూ. 5వేలు సర్పంచ్ తిప్పర్తి ప్రతిమ విజేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండల్, భారతమ్మ, శ్రీను, మాడ్గుల శ్రీను, చిన్న జంగయ్య, దామోదర్‌చారి, శ్రీశైలం, అంజయ్య, శ్రీశైలం, వెంకటయ్య, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండను నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న జిల్లాలు, పునర్విభజన, సర్దుబాటులలో వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గాన్ని నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రజాసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్త్య శ్రీనునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో 70 శాతం గిరిజనులు ఉన్నారని, తండాలలో పూర్తి అభివృద్ధి లేదని దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. డిండి, చందంపేట, నేరేడుగొమ్మ మండలాల ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం సుదూర ప్రాంతమైన నల్గొండ జిల్లా కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవరకొండను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే యువతకు ఉపాధి అవకాశాలతో పాటు ప్రజలకు వ్యయ, ప్రయాసలు తప్పుతాయని అన్నారు. ప్రభుత్వం దేవరకొండను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోతే ఉద్యమిస్తామన్నారు.

# క్యాట్ లెవెల్-2లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** పట్టణంలోని కృష్ణమానస కాలనీలోగల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవల్2లో అద్భుతమైన ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన మంగళవారం పాఠశాలలో అభినందించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇలాంటి పరీక్షలు ఉపయోగపడుతాయని అన్నారు. మొత్తం 62 మంది విద్యార్థులు క్యాట్ లెవల్2 పరీక్షకు ఎంపికయ్యారని అందులో 11 మందికి నగదు బహుమతి, 51 మందికి మెడల్స్‌తోపాటు సర్టిఫికెట్స్ వచ్చాయన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల విద్యా సంస్థల ఛైర్మన్ శ్రీధర్, ఎజిఎం సుజిత, కోఆర్డినేటర్ వెంకట్, డీన్ సోమయ్య, ఇన్‌చార్జి గౌతమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మున్సిపల్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహా రెడ్డి భవన్‌లో నిర్వహించిన సిపిఎం జిల్లా కమిటీ, మండల పార్టీ కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో సిపిఎం పోటీ చేస్తుందన్నారు. ఎన్నికల్లో కలిసి వచ్చే లౌకిక పార్టీలను కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావం అధికంగా ఉండడంతో సేవ చేసేవారు ఓటమి పాలవుతున్నారని, ఎన్నికల అధికారులు డబ్బు, మద్యం ప్రభావం లేకుండా ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అఖిలపక్ష సమావేశం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** దళితుడైన కర్ల రాజేష్ లాకప్ డెత్ మృతికి నిరసనగా భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకై బుధవారం (నేడు) కోదాడలో అన్ని రాజకీయపక్షాల నేతలతో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22న అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా ఈనెల 25న మండల కేంద్రాల్లో ఉన్న ప్రధాన కూడళ్లలో మానవహారాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి 5న జరుగు కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, రాజన్న, వినయ్ బాబు మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, సైదులు మాదిగ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** రాజ్యాంగబద్ధమైన హోదాలో ఉన్న ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీ అయిన భారత రాష్ట్ర సమితి పార్టీ దిమ్మెలను కూల్చాలని వ్యాఖ్యానించడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు సమాన హక్కులు ఉంటాయని, అలాంటి పరిస్థితుల్లో శాంతిభద్రతలకు భంగం కలిగేలా పార్టీ కార్యాలయాలను కూల్చాలని చెప్పడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేండ్ల పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎప్పుడైనా ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉంటి నేటి ప్రభుత్వం ఉండేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీపై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఏ గ్రామంలో అయినా పార్టీ దిమ్మెను ముట్టుకుంటే ప్రజలు తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఇకనైనా ముఖ్యమంత్రి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇలాంటి ప్రకటనలు చేయకుండా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, గోపగాని రమేష్, గోపగాని శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట రూరల్ ఎస్ఐలు పాండు నాయక్, వెంకట్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ ఎన్‌హెచ్ 365 బి వద్ద అరైవ్ అలైవ్ పై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనల పట్ల కలిగే ప్రయోజనాలు, క్షేమం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాబు, శంకర్, శ్రీధర్, చంద్రకాంత్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/మోతె :** కర్ల రాజేష్ మృతికి కారకులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజేష్‌ను అక్రమంగా కేసు పెట్టి అన్యాయంగా చంపిన పోలీసుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఐని రక్షించే ప్రయత్నంలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని కోరారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఉద్యమాలు ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మారపంగు రామాంజి మాదిగ, యేసు ఇస్త్రారి, విజయ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/అర్వపల్లి :** తమ చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి తోటిమిత్రులు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం అర్వపల్లిలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో 1994–95వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన తోటి స్నేహితుడు బైరిక శ్రీనివాస్ తండ్రి బైరిక తిరుపతయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. మంగళవారం పూర్వ విద్యార్థులు చిరకాల మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించి, తిరుపతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తమవంతుగా రూ.13వేల 500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దావుల మల్లికార్జున్, బింగి వెంకన్న, వూర సంపత్ కుమార్, అమ్ముల గోవర్ధన్, గౌడిశాల సతీష్, ఖమ్మంపాటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి



**ప్రజాపక్షం/మోతె :** లిఫ్ట్ ఇరిగేషన్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఎకరానికి రూ.30లక్షలు ఇవ్వాలని రావిపహాడ్, అప్పన్నగూడెం గ్రామాల రైతులు మంగళవారం ఆర్‌డిఓ మాధవరావుకు వినతిపత్రం అందించారు. రావిపహాడ్ గ్రామంలో రైతులతో ముఖాముఖి ఏర్పాటు చేయడంతో రెండు గ్రామాల రైతులు సుమారు 58 మంది 1700 ఎకరాల భూమి కోల్పోవడంతో ప్రభుత్వం సుమారు ఎకరానికి రూ.15లక్షల వరకు రైతులకు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు ఆర్‌డిఓ తెలుపగా తాము అంగీకరించలేదని గ్రామ రైతులు తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ కోసం భూములు కోల్పోయిన రైతులు మరోచోట భూమి కొనుగోలు చేయడానికి రైతులు కోరిన ప్రకారం ఎకరానికి రూ.30లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యం వెంకన్న, డిటి పుష్ప, ఆర్ఐలు రమేష్, కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్‌లు సంద్ర ప్రసాద్, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్య గిరిజన పిల్లల భవిష్యత్‌కు ఏకైక సాధనం

**- ఏకలవ్య పాఠశాలను సందర్శించిన కలెక్టర్**



ప్రజాపక్షం/ కొత్తగూడెం : విద్య గిరిజన పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే ఏకైక సాధనమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళ వారం జిల్లాలోని రామవరం మండలంలో గల ఏకలవ్య మోడల్ రెసిడె న్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశా లలో సాధారణ కార్యకలాపాలు, మౌళిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై అధికారులను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యా అవసరాలు, పాఠ్యపుస్తకాల లభ్యత, బోధనా విధానాలు, అకాడ మిక్ సపోర్టు వ్యవస్థపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు అవసర మైన అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాఠశాల క్రీడమై ధానం అభివృద్ధి, క్రీడా పరికరాల లభ్యత, విద్యార్థుల శారీరక ఆరో గ్యం, క్రీడల ద్వారా క్రమశిక్షణ పెంపొందించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన, మరమ్మ త్తులకు కావాల్సిన పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువులు జీవితాలను మలుపు తిప్పుతుందని, గిరి పిల్లల జీవితాల్లో చదువుల ద్వారా వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చక్క గా చదువుకుని ఉన్నతస్థానాల్లో ఉండి నలుగురికి ఆదర్శంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, బోధన, బోధ నేతర సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సిపిఐలో పలువురి చేరిక

**- కండువాలు కప్పిన రావులపల్లి రవి**



ప్రజాపక్షం/భద్రాచలం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో పలు వురు చేరారు. ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి సిపిఐ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వందేళ్ల సిపిఐలో చేరేందుకు యువత ఉత్సాహం చూపుడటం అభినందనీయం అన్నారు. పార్టీలో చేరిన వారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరా టాలు చేయాలని, ఉద్యమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారికి పార్టీ అండదండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు అస లైన పేదల దరిచేరేందుకు కమ్యూనిస్టులు పాటుపడాలని, అప్పుడే ఎర్ర జెండా కింద పనిచేసిన సంతృప్తి దక్కుతుందని చెప్పారు. ఏఐటియూసి పట్టణ కార్యదర్శి కంభంమెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్ర మంలో కాటా సత్యం, మదార్, సిహెచ్ రిషి, భీమల నరేష్, పిడియాల మధు, రేసు సబిత, రాగుల జ్యోతి పార్టీలో చేరగా సిపిఐ పట్టణ కన్వీ నర్ మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్‌వివిఎస్ నాయుడు, కిలారు కొండబాబు, వంక మహేష్, త్రిమూర్తులు, రామారావు, వెంకన్న, మహేష్, బాలరాజు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**-ఉపాధికల్పనాధికారి శ్రీరామ్**




ప్రజాపక్షం/ కొత్తగూడెం : త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ అన్నారు. ఎన్నికలు సజావుగా,పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలకు మంగళవారం ఐడిఓసిలో కార్యాలయ సమావేశ మందిరంలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నోటీసులు జారీ నుంచి ప్రారంభించి నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, పోటీ చేసే అభ్యర్థుల తుదిజాబితా ప్రక టించడం, ఎన్నికల గుర్తులు కేటాయింపు విధానం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్ స్టేషన్ల పరిశీలన, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వ హించడం, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల నిర్వహణలో పూర్తి అవగాహన కలిగి బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో ఉపయోగించే ఫారాలు పూర్తి, జాగ్రత్తలు తదితర అంశాలపై ఎంపిడిఓ శ్రీనివాస్ వివరిం చారు. బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్సుల ద్వారా జరిగే ఈ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ సుజా తతో పాటు సుమారు 200 మంది ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు పాల్గొన్నారు.

# మేడారం చరిత్రలో సువర్ణాధ్యాయం

**-వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి**
**-దక్షిణాది కుంభమేళాకు జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే..**
**-కోట్లాది మంది భక్తుల తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు : ఎమ్మెల్యే పాయం**



ప్రజాపక్షం/మణుగూరు: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, దక్షి ణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహణకు, శాశ్వత అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 251 కోట్లు కేటాయించి, చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేయడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. మేడారంలో నూతనంగా నిర్మించిన గద్దెలను ముఖ్యమంత్రి ప్రారంభిం చిన సందర్భంగా ఎమ్మెల్యే పాయం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ లేని విధంగా, కేవలం తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుం డా, రాబోయే వెయ్యేళ్ల వరకు చెక్కుచెదరని విధంగా రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టడం సీఎం రేవంత్ రెడ్డి గారి దూరదృష్టికి నిద ర్శనమన్నారు. రూ. 251 కోట్లతో మేడారం రూపురేఖలు మార్చడం ద్వారా తల్లుల చరిత్రను చిరస్థాయిలో నిలిపారని కొనియాడారు. సమ్మ క్కసారలమ్మ జాతర కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశంలోని వివిధ రాష్ట్రాల భక్తులు విశ్వసించే మహా జాతర అని అన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీ తంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ పండుగను ఒక జాతీయ ఉత్సవంగా పరిగణించి ఏర్పాట్లు చేయడం అభినందనీ యమన్నారు. మేడారం జాతరను ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేసి నందుకు కేవలం ఆదివాసీలే కాకుండా.. దేశం నలుమూలల నుండి వచ్చే కోట్లాది మంది భక్తులంతా సీఎం రేవంత్ రెడ్డిని హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సామాన్య భక్తుడిలా కుటుంబ సమేతంగా వచ్చి, తులాభారం వేసి మొక్కులు చెల్లించడం ద్వారా సీఎం భక్తిభావా నికి, సంప్రదాయానికి పెద్దపీట వేశారని అన్నారు. మేడారం ప్రాం గణం, స్వాగత ద్వారాలు, జంపన్న వాగు స్నానఘట్టాలు, సెంట్రల్ లైటింగ్ వంటి ఏర్పాట్లు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. మేడారం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే మంత్రులు సీతక్కకి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సమస్త భక్తజనం తరపున, పినపాక నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## రైతు సుఫల పాదయాత్ర

ప్రజాపక్షం/మునగాల : ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీభక్త రామదాసు స్థూపం నుంచి రైతు సంక్షేమమే సమాజ ఆరోగ్యానికి సుఫల యాత్ర ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి రామనుజ చిన్నజీయర్ స్వామి పాదయాత్ర కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నేత కె. నారాయణతో కలిసి మండల పరిధిలోని నర్సింహాపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ పాల్గొని వారితో పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి : ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు హైద్రాబాద్ లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జాతీయ మహాసభలను విజయవంతం చేయా లని జిల్లా నాయకురాలు సుందరి రమాదేవి పిలుపునిచ్చారు. మంగళ వారం మండల పరిధిలోని కీతవారిగూడెంలో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహిళల అభ్యున్నతి, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూతం సరిత, పెండెం నాగజ్యోతి, గుండు లింగమ్మ, జుట్టుకొండ సుశీల, మిట్టపల్లి మహాలక్ష్మి, అమరగాని వెంకటమ్మ, ఆవుల సరోజన, గంగ, పద్మ, చిలకరాజు నారాయణమ్మ, పిచ్చమ్మ, జ్యోతి, నాగమ్మ పాల్గొన్నారు.

## విబిజి రామ్‌జీ చట్టం ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారు

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల బిక్షమయ్య**

ప్రజాపక్షం/గరిడేపల్లి : ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన జిబి రామ్‌జీ గ్రామీణ చట్టం ద్వారా ప్రజలు 100 రోజుల నుండి 120 రోజులకు పెంచడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల బిక్షమయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది నాయకులు తమ ఉనికిని కాపాడుకో వడం కోసం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వకూడదని, మండల కేంద్రంలో ఎక్కు వగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చాల అభివృద్ధి జరుగుతున్నది బిజెపి వల్లనే అని, పార్టీ ఎదుగుదల చూడలేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ మాటలు నమ్మే రోజులు పోయాయని, ఇప్పటికైనా నిజాలు మాట్లాడాలని అన్నారు. మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, సహకార సంఘం నిధులు, వైద్య, విద్య, ఇలా చెప్పుకుంటు పోతే చాల ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిత్తలూరి సోమయ్య, అనంత గుర్వయ్యగౌడ్, సుందరి రమేష్, నర్సింగ్ నాగసైదులు, కంపాటి రాజు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ లాకప్‌డెత్‌పై మంత్రి ఉత్తమ్ మౌనం వీడాలి

**ఎమ్మార్పిఎస్, ప్రజా సంఘాల డిమాండ్**



ప్రజాపక్షం/గరిడేపల్లి : కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ చిలు కూరు మండల పోలీస్‌స్టేషన్‌లో చిత్రహింసలకు గురై కస్టడీలోనే లాక ప్‌డెత్‌కు గురయ్యాడని, ఈ కేసులో ఎ1గా ఉన్న చిలుకూరు ఎస్ఐ సురే ష్‌రెడ్డిని మాత్రం కాపాడుకొని ఎస్పి కార్యాలయానికి అటాచ్ చేసి, కోదాడ సిఐని ప్రతాపలింగంను బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని సస్పెండ్ చేయడం ఎంత వరకు సమంజసమని మండల ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ అన్నారు. మంగళవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతి చెంది రెండు నెలలు గడిచినా ఇంత వరకు ఎస్ఐని సస్పెండ్ చేయకపోవడం, వీరికి సూర్యాపేట జిల్లా డిఎస్పి, ఎస్పి సపోర్టు అందిస్తున్నా రని, దీనిపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మౌనం వీడకపోతే ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కర్ల రాజేష్ లాకప్‌డెత్‌కు కారకులైన వారి అందరిపై మర్డర్‌కేసు, అట్రాసిటి కేసు నమోదు చేసి హైకోర్టులో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు కడప వీరస్వామి, దూరే వినోద్, నకిరేకంటి రవి, పిట్ల వెంకటేష్, అలంపల్లి శేఖర్, మచ్చ వేణు, మచ్చ ఆదాం, పిట్ట రేవంత్, మచ్చ గంగరాజు పాల్గొన్నారు.

## ఎల్ఇడి లైట్ల ఏర్పాటు

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవుల ఆలోచన చెడితే జీవితమంతా విషమే..



### యాత్ర ప్రారంభించిన చిన్నజీయర్

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అందరికి ఆరోగ్యం... భూమికి, రైతులకు, సమాజం కోసమే సుఫలా యాత్ర ను చేపట్టినట్లు చిన్నజీయర్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని సిద్దార్థ యోగ విద్యాలయంలో మంగళవారం పాదయాత్ర ను ప్రారంభించారు. తొలుత జరిగిన సభలో ఆయన మాట్లాడారు... రామచంద్రుడు అనుగ్రహం తోనే నేలకొండపల్లి నుంచే సఫలా యాత్ర ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ఎలాంటి రాజకీయాలు, స్వప్రయోజనాలు లేవన్నారు. సుఫలాఅయినా భూమిని నిస్పలంగా చేసే ప్రయత్నాన్ని మనమే మార్చుకోవాలని అన్నారు. మనందరిని పోషించే భూమి ని రెండు, మూడు పంటలు పండిస్తే తాగటానికి కూడ నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అత్యాస ఉంటే సమూల నాశనమే అన్నారు. మానవులు ఆలోచన చెడితే జీవితమంతా విషమే అన్నారు. మనిషికి కావాల్సిన వాటిని అందిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గాలిని, నీటిని, నేల ను మనిషి పాడుచేస్తున్నాడని అన్నారు. 250 ఏళ్ల కు పూర్వమే ప్రకృతి పై దాడి జరుగుతుందనిఅన్నారు. ప్రతీ వస్తువులో మానవుడు ఉన్నాడని అన్నారు. ప్రకృతి బాగున్నప్పుడే మనిషి బాగుంటాడన్నారు. మనిషి ఒంటరి జీవికాదని, సంఘ జీవి అన్నారు. సర్వ సేవ చేసినప్పుడే మాదవ సేవ చేసినట్లు అన్నారు. మాదవ సేవగా సర్వ ప్రాణి సేవ అన్నారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే మంచి భూమి, మంచి నీరు ఇవ్వాలని అన్నారు. రైతులకు, భూమి కి సమాజం కు క్షేమం,కలగాలనే ఉద్దేశ్యంతో సుఫలా యాత్ర ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రకృతి, గోవులను, భూమాత ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వాటిని నాశనం చేసి, మన తరాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబాలు బాగుండాలని అందుకు సుఫలా యాత్ర ను చేపట్టినట్లు తెలిపారు. యోగ విద్యాలయం నుంచి రామదాసు మందిరం వరకు పాదయాత్ర సిద్దార యోగ విద్యాలయం నుంచి రామదాసు ధ్యాన మందిరం వరకుపాదయాత్ర, సిద్దార యోగ విద్యాలయం నుంచి రామదాసు ధ్యాన మందిరం వరకు సుఫలా యాత్ర ను నిర్వహించారు. ఆయన వెంట పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రామదాసు మందిరం లో ఘనంగా స్వాగతం పలికారు. మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. రామదాసు కాంస్య విగ్రహంకు నివాళులు అర్పించారు. అనంతరం ఆడిటోరియం లో ప్రసంగించారు. 100 ధాన్య రకాలను ప్రదర్శించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్ల ను ప్రదర్శించారు. గోవుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళా రూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ, ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.వై.రామచంద్ర రావు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, వ్యవసాయ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అక్కున చేర్చుకుని అంగవైకల్యాన్ని దూరం చేయాలి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మనిషి జీవితంలో అంగవైకల్యం కేవలం శరీరానికి తప్పా వారి జీవన విధానానికి అడ్డం కాదని ప్రతి మనిషి దివ్యాంగులను అక్కున చేర్చుకుని వారి అంగవైకల్యాన్ని దూరం చేయాలని ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సీఇఓ కామల్ల సునీల్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు స్కూల్లో జరిగిన దివ్యాంగుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల జీవనం విధానంపై ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, వారిని బాల్య వయస్సులోనే గుర్తించి తగి న మాసిక చికిత్స అందించినట్లయితే మంచిగా ఉన్న పిల్లలు లాగానే అంగవైకల్యం దూరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి చికిత్స అందిస్తుందని, ప్రభుత్వాల ద్వారా అందించే వారి రోజువారీ జీవనం కోసం అందించే యంత్రాలను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నా రు. ప్రత్యేకంగా పిండిప్రోలు గ్రామం లో చైల్డ్ మానసిక వ్యాధి నిరోధక సిబ్బంది ని ఏర్పాటు చేశారని, ప్రతిఒక్కరూ మానసికంగా బాధపడే పిల్లలను ఆ కేంద్రానికి పంపడం ద్వారా వారికి సరైన అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, పంచాయతీ కార్యదర్శి టి.రాజు, మానసిక వికలాంగుల స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రేమ్కుమార్, ఇందిరా దేవి కాంతి ఫ్రీ ప్రైమరి స్కూల్ ఇన్స్పెక్టర్ మేకల భద్రకాళి, అంగన్వాడీ కార్యకర్తలు కేతమ్మ, విజయ రాణి, మాధురి, కవిత, ఆశావర్కర్లు జ్యోతి, సుజాత, మానసిక పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వైరా:** వైరా పోలీస్శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్నాయక్ ప్రారంభించారు. వైరా ఎస్సై పుప్పాల రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్నాయక్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రయాణించండి జీవించండి అని నినాదంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు. ప్రమాదాలు నివారిస్తే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుప్పాల రామారావు, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, రాంపూడి రోశయ్య, పొదిల హరినాథ్, పాలేటి నర్సింహారావు, కన్నెగంటి నగేష్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, గరిడేపల్లి కిషోర్, పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, చెరుకూరి కిరణ్, దాసరి దానియేలు, మిట్టపల్లి నాగి, బిడికె.రత్నం, పెద్దప్రోలు లక్ష్మ య్య, మాజీ కౌన్సిలర్ బత్తుల గీత, గుడిపూడి సురేష్, వీరంశెట్టి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మొదటి రోజు పోటీలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సీఎం కప్ గ్రామస్థాయి క్రీడల పోటీల్లో భాగంగా మంగళవారం మొదటి రోజు గంగారం, సదాశివుని పాలెం క్లస్టర్లలో వివిధ క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి.గంగారం క్లస్టర్లో జరిగిన వాలీబాల్ పోటీల్లో గంగారంపాకలగూడెం సంయుక్త జట్టు విజేతగా నిలవగా, బేతుపల్లి జట్టు రెండో స్థానాన్ని సాధించింది.సదాశివుని పాలెం క్లస్టర్లో వాలీబాల్లో సదాశివుని పాలెం జట్టు విజయం సాధించగా, తుంబూరు జట్టు రన్నరప్గా నిలిచింది. కబడ్డీలో తుంబూరు జట్టు మొదటి స్థానం, కిష్టాపురం జట్టు రెండో స్థానం పొందాయి. బాలికల వాలీబాల్లో సదాశివుని పాలెం జట్టు విజేతగా, తుంబూరు జట్టు రన్నరప్గా నిలిచాయి.విజేత జట్లకు సంబంధిత గ్రామపంచాయతీ సర్పంచులు దొడ్డా రాజేంద్రప్రసాద్, కాకర్ల రేవతి, చాట్ల దుర్గ, కూసంపూడి వీరబాబు,మందపాటి మౌనికరెడ్డిలు బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దల సహకారంతో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

## నేడు పెద్దమ్మతల్లి గుడిలో టెండర్ కం వేలం



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మద్యన కొలువై ఉన్న (శ్రీకనకదుర్గ) పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆలయానికి చెందిన నూతన కాంప్లెక్స్లో గల ఒకటి, రెండు, మూడు, పాత కాంప్లెక్స్లోని మూడు, నాలుగు నెంబర్లు గల షాపులు, అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు ప్రోగుచేసుకునేందుకు లైసెన్స్ హక్కు, పూలు, పూల దండలు విక్రయానికి, ఫోటోలు తీసుకొనేందుకు లీజు హక్కుల కోసం మరియు దేవాలయం ఆధ్వర్యంలో ఉన్నటువంటి 5000 అమ్మవారి చీరలు అమ్మకోవటానికి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి తెలిపారు.దేవాలయానికి అవసరమైన వివిధ వస్తువులు సరఫరా చేసేందుకు సీల్డ్ కొటేషన్లు కోరుచున్నామని చెప్పారు. కార్యాలయంలో సీల్డ్ కొటేషన్స్ అందుబాటులో ఉన్నాయని, పూర్తి చేసిన కొటేషన్లను టెండర్ బాక్స్లో వేయాలని ఆమె సూచించారు.

## డిప్లొమా ఫలితాల్లో మిస్ట్ విద్యార్థుల సత్తా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిదిలోని కొత్తూరులో గల మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 2025 26 విద్యా సంవత్సరంలో డిసెంబర్ నెలలో నిర్వహించిన డిప్లొమా మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మం చి పేరు తీసుకొచ్చారని ప్రిన్సిపల్ డా. చలసాని హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఎస్సి, ఈసిఇ విభాగాలకు చెందిన పలువురు విద్యార్థులు 9కి పైగా సీజీపీఏలు సాధించి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని. సాంబశివరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామ చంద్రరావు , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లేసితండ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విజేతలకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బహుమతులను ప్రధానోత్సవం చేశారు. మొదటి బహుమతి గెలుచుకున్న పెద్దతండా టీంకు రూ.30వేలతో పాటు ట్రోఫీ, ద్వితీయ బహుమతి గెలుపొందిన తాళ్లేసితండా టీంకు రూ.15వేలుట్రోఫీ, తృతీయ బహుమంతి గెలుపొందిన రేగులతండాటీంకు రూ.10వేలుట్రోఫీని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు మొహ్మద్ గౌస్పాషా, మండల నాయకుడు మిడకంటి పెద్ద వెంకట్రెడ్డి, శాఖ సెక్రటరీ ధరావత్ కృష్ణ, పోటీ నిర్వాహకుడు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** సంక్రాతి పండుగను పురస్కరించుకోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా అందజేసున్న బతుకమ్మ చీరెలను ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలో మంగళవారం పంపిణీ చేశారు. వీటిని అక్కడి రేషన్షాపుల ద్వారా మహిళ సంఘాలతో పంపిణీ చేపిచారు. జలగంనగర్లోని మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి, ఏదులాపురంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్బాబు మహిళలకు అందజేశారు. అలాగే ఆయా ఊర్లలోని కార్యదర్శులు,వార్డు ఆఫీసర్లు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్రెడ్డి, సిపిఐ నేతలు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, దండి రంగారావు, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ జూదంపై పోలీసుల ఉక్కుపాదం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు, జూదంపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టినట్లు మంగళవారం ఒక ప్రకటన విడుధల చేశారు. ఏసీపీ వసుంధరా యాదవ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి 77 మందిని బైండోవర్ చేయగా, 17 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో రూ.61,285 నగదు, 12 కోళ్లు, 6 పదునైన ఆయుధాలు, 50 మోటార్ సైకిళ్లు, 28 సెల్ఫోన్లు, పందెం స్లిప్లు తదితర జూద సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పలు అక్రమ జూద స్థావరాలను మూసివేశారు.అటవీ, సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ నిఘాతో సహా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఆపరేషన్లు నిర్వహించారు. అక్రమ కార్యకలాపాల పట్ల జీరో టాలరెన్స్ విధానాన్ని పోలీసులు స్పష్టం చేస్తూ, కోడిపందాలు, జూదం శిక్షార్హ నేరాలని ప్రజలకు హెచ్చరించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## పద్మశాలి సంఘం భవనానికి స్థల వితరణ



**ప్రజాపక్షం/ఇల్లందు:** పద్మశాలి సంఘం భవనానికి కీర్తిశేషులు కస్తూరి లక్ష్మీనరసింహం, భార్య కస్తూరి మల్లమ్మ పద్మశాలి సంఘం భవనం నిర్మించుకోవడానికి స్థలం ఇవ్వడం జరిగింది. మంగళవారం ఉదయం కస్తూరి మల్లమ్మ(98)మృతి చెందారు. భవనానికి స్థలాన్ని వితరణ చేసి తన నిస్వార్ధాన్ని చాటుకున్నారని పద్మశాలి సంఘం సమావేశమై వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు పూస కోయిల, ఉపాధ్యక్షులు గడదాసు నాగేశ్వరరావు, కార్యదర్శి గంగుల రఘు బాబు, మంచికట్ల శ్రీనివాస్, దేవులపల్లి విశ్వనాథం, తదితరులు సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.